بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 01.10.2021 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు గొప్ప అనుచరులైన హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.09.2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్-అర్రహ్మా నిర్రహీం-మాలికి యౌమిద్దీన్-ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ-సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సందర్భమున తమ ప్రసంగములో ప్రచారము గురించి మాట్లాడుతు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలపు సంఘటనలను ప్రస్తావిస్తు ఇట్లనిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత జరిగిన అధిక యుద్ధములలో ముస్లిముల సంఖ్య తక్కువ వుండేది. సిరియా యుద్ధములో సైనికుల కొరత చాలా వుండెను. శత్రువులు చాలా ఎక్కువ సంఖ్యలో వున్నందున మరింత మంది సైనికులను పంపుటకు ఏర్పాట్లు చేయాలని హజ్రత్ అబూ ఉబైహ్ హజ్రత్ ఉమర్‌కు వ్రాసిరి. హజ్రత్ ఉమర్ సమీక్షించగా క్రొత్త సైన్యమును సిద్ధము చేయుట అసంభవమని తెలిసెను. ఎందుకనగా అరబ్‌లోని చుట్టు ప్రక్కల యువకులు అప్పటికే హతమైరి లేదా అందరికందరు సైన్యములో చేరి వుండిరి. కావున వారు సలహా కొరకు ఒక సమావేశము ఏర్పాటు చేసిరి. అందులో వివిధ తెగల ప్రజలను పిలిచి, వారి ముందు ఈ సమస్యను ప్రవేశ పెట్టిరి. ఒక తెగలో కొందరు మంది లభించే అవకాశమున్నదని వారు తెలిపిరి. ఆ తెగ నుండి నవయువకులను ప్రోగు చేయవలెనని ఒక అధికారికి హజ్రత్ ఉమర్ ఆదేశించి, ఆరు వేల సైనికులను మీ సహాయము కొరకు పంపుతున్నాను, వారు కొన్ని రోజులలోనే మీ వద్దకు చేరుకుంటారని హజ్రత్ అబూ ఉబైదహ్‌కు వ్రాసిరి. మూడు వేల మంది ఫలానా ఫలానా తెగల నుండి మీ వద్దకు చేరుకుంటారు. మిగతా మూడు వేల మందికి సమానమైన అమర్ బిన్ మాదిని పంపుతున్నాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. మన ఒక నవయువకుణ్ణి మూడు వేల మందికి పోటీగా పంపినచో ఇదెంతటి అవివేకమైన విషయమని అతడనును. ఖలీఫాకు మతి లేదా. ఒక్కడు మూడు వేల మందిని ఎలా ఎదురించగలడని అనును. కాని వారి విశ్వాసము ఎంత గట్టిగా వుండెను. హజ్రత్ అబూఉబైదహ్‌కు ఉత్తరము అందగానే వారు ఉత్తరము చదివి తమ సైనికులతో ఇట్లనిరి. సంతోషించండి. అమర్ బిన్ మాది కరబ్ మీ వద్దకు వస్తున్నాడు. సైనికులు మరుసటి రోజు అమర్ బిన్ మాది కరబ్‌కు స్వాగతం పలికి నినాదాలు చేసిరి. ముస్లిములు ఇంతగా ఆనందిస్తున్నారంటే వారి సహాయము కొరకు బహుశ లక్ష రెండు లక్షల సైనికులు వస్తున్నారని శత్రువులు భావించిరి. వాస్తవానికి అక్కడ అమర్ బిన్ మాది కరబ్ ఒంటరిగా వస్తుండిరి. తర్వాత ఆ మూడు వేల సైన్యం కూడ చేరుకొనెను.ముస్లిములు శత్రువులను ఓడించిరి. శత్రువులు భయపడి ఓటమికి

గురై రణరంగము నుండి పారిపోయిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ప్రస్తుతం మనము కూడ ఇదే విధంగా తమ మనసుకు సంతృప్తి కలిగించవలసి వుంది. వారిట్లనిరి. యూరప్‌లో, స్పెయిన్‌లో, సిస్లి మొదలగు ప్రాంతములలో ఎలా ప్రచారము చేయాలో తెలుపుతు వారీ సంఘటన ప్రస్తావించిరి.

ఈజిప్టు విజయములలో ఫర్మా యుద్ధము ప్రస్తావించదగ్గది. ఫర్మా రోమ్ మరియు పలోజి సముద్ర మధ్యలో నైల్‌కు సమీపములో ఒక పర్వతముపై వున్నటువంటి ఈజిప్టు ప్రముఖ నగరము. అల్లామా షిబ్లీ నూమానీ ప్రకారము బైతుల్ ముఖద్దస్ విజయము తర్వాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ ఒత్తిడి వలన హజ్రత్ అమర్ బిన్ ఆస్‌కు నాలుగు వేల సైనికులను ఇచ్చి హజ్రత్ ఉమర్ ఇజిప్టు వైపు పంపిరి. కాని ఈజుప్టుకు చేరుకోకముందే నా ఉత్తరము అందినచో తిరిగి రావలెనని నిబంధన విధించిరి. దీని గురించి వివిధ కథనములు గలవు. కాని సరియైన కథనము ప్రకారము తెలియునదేమనగా ఈజిప్టు సరిహద్దుల లోపల అరీష్‌లో వారికి ఉత్తరము అందెను. ఈజిప్టులో ప్రవేశించిన తర్వాత వారు ముందుకు వెల్లవలసి వుండెను. ఎందుకనగా విశ్వాసుని అడుగు ముందుకు పడును, వెనుకకు కాదు. రోములు ముస్లిము అల్ప సైన్యమును చూసి, తమ సంఖ్య అధికమైనందున ముస్లిములు సహనము కోల్పోతారని భావించి తమను తాము కోటలో బంధించుకొనిరి. హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) అనేక నెలలు చుట్టుముట్టిన తర్వాత కోట నుండి బయటికి వచ్చిన రోమ్ సైనికుల ఒక బృందముతో యుద్ధము చేసి వారిని ఓడించి గొప్ప విజయము కొరకు మార్గము సుగమమం చేసిరి.

హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) సిరియా మార్గములో ఫస్తాత్ నుండి 30 మైళ్ల దూరాన వున్నటువంటి ఒక నగరమును జయించుటకు బయలు దేరిరి. అప్పుడు రోమ్ సైన్యములు యుద్ధము చేయుటకు వారిని అడ్డగించిరి. యుద్ధము చేసే బదులు వారు (రజి) ఇస్లాం స్వీకరించాలని లేదా పన్ను చెల్లించాలని ప్రతిపాదన చేస్తూ ఈజిప్టు ప్రజలతో బంధువుల వలె ఉపకారముతో వ్యవహరించాలనే విషయము గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును ప్రస్తావించిరి. వారి (రజి) తరపున నాలుగు రోజుల గడువు ఇచ్చినను ఇజిప్టు పాలకుబు అర్తబూన్ 12 వేల సైనికులతో రాత్రికి రాత్రి ముస్లిములపై దాడి చేసి పెద్ద సంఖ్యలో ముస్లిములను అమరులుగా చేసెను. కాని అతని వెయ్యి మంది సైనికులు హతమై, మూడు వేల మంది సైనికులు బంధించబడినందున రణరంగము వీడి పారిపోయెను. బిల్బీస్‌లో ఒక నెల వరకు యుద్ధము కొనసాగిన తర్వాత తుదకు ముస్లిములకు విజయము లభించెను.

యుద్ధము జరుగుతున్నప్పుడు ఖబ్తీల నాయకుడు మఖూఖస్ ముద్దుల కుమార్తె అర్మానూసా బంధించబడెను. హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) సూక్తి هَلۡ جَزَآءُ الۡاِحۡسَانِ اِلَّا الۡاِحۡسَانُ ۞ అనగా మేలునకు ప్రతిఫలము మేలు తప్ప మరొకటి వుండగలదా? ని దృష్టియందుంచుకొని, మఖూఖస్ తరపున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కానుక పంపినందున మఖూఖస్ కుమార్తెను ఆమె ఆభరణములు, సేవలకులతో సహా ఆమెను అత్యంత గౌరవ మర్యాదలతో తిరిగి పంపించిరి. తిరిగి వెళ్తున్నప్పుడు అర్మానూసాతో ఆమె సేవకురాలు ఇట్లనెను. మనము అరబ్బుల మధ్యలో చిక్కుకొని వున్నాము. బదులుగా అర్మానూసా ఇట్లనెను. నేను అరబ్బుల గుడారాలలో నా ప్రాణము, శీలమును సురక్షితమని భావిస్తున్నాను. కాని నా తండ్రి కోటలో నా ప్రాణము సురక్షితంగా వున్నట్లు నేను భావించడం లేదు. ఆమె తన తండ్రి వద్దకు చేరుకున్నప్పుడు ముస్లిముల వ్యవహారము తెలుపగా అతడు చాలా సంతోషించెను.

హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) తీర్పును అనుచరులందరు సరియైనదని నిర్ధారించిరి. ఈ సంఘటన ముస్లిముల వివేకము, సద్గుణముల గొప్పతనమునకు నిదర్శనము.

నైల్ నదికి తీరాన గల్ఫ్ తరంజాన్ కూడలి వద్ద ప్రస్తుతం ఖాహిరహ్ ప్రాంతము అజ్‌బకియా వున్నది. అక్కడే ఆ కాలములో అమ్‌దనీన్ అనే పట్టణము వుండేది. దానిని రోములు కోట రూపములో మూసివేసి

వుంచిరి. కావున అమ్‌దనీన్ ఈజిప్టుల మొట్ట మొదటి రక్షణ స్థావరమని అనవచ్చును. అమ్‌దనీన్ సమీపములో ముస్లిములు గుడారము వేసుకొనిరి. రోములు బాబ్‌లియోన్ కోటలో తమ అత్యంత ఉత్తమ సైన్యమును సమకూర్చుకొనిరి. అమ్‌దనీన్ కోటను మంచిగా దృఢపరచి యుద్ధము కొరకు సిద్ధమైరి. అరబ్బులతో మైదాన ప్రాంతములో యుద్ధము చేయుట తమకు సాధ్యము కాదని వారికి తెలిసి వుండెను. అమ్‌దనీన్ సైనికులు అప్పుడప్పుడు బయటికి వచ్చి దాడులు చేసి తిరిగి వెళ్లిపోయేవారు. అనేక వారములు ఇలాగే గడిచి పోయినవి. ఇంతలోనే హజ్రత్ ఉమర్ (రజి) ఇస్లామీయ సైన్యము సహాయము కొరకు నాలుగు వేల సైనికులను పంపించిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఈ సైనిక సహాయము పంపించి హజ్రత్ అమర్ బిన్ ఆస్‌కు ఇట్లు ఉత్తరము వ్రాసిరి. ఇప్పుడు మీ వెంట 12 వేలల సైనికులు వున్నారు. ఈ సైనికులు అల్ప సంఖ్య వలన ఎన్నడు ఓటమికి గురికారు. రోములు యుద్ధ వీరులైన ఖబ్తీలను తమ వెంట తీసుకొని ముస్లిములను ఎదురించుటకు బయలు దేరిరి. ఇరు సైన్యముల మధ్య భీకర యుద్ధము జరిగిన తర్వాత శత్రువు ఓడి పోయెను.

ఇతరత్రా విజయముల ప్రస్తావన ఇట్లు గలదు. అమ్‌దనీన్ విజయము తర్వాత అన్నిటికంటే ముందు ఫయూమ్ రాష్ట్రము మొత్తంపై, ఐనుష్షమ్స్‌లో ముస్లిములు రోములపై విజయము సాధించిరి. మనూఫియా రాష్ట్రములోని రెండు నగరములు అసరీబ్, మనూఫ్‌పై విజయము లభించెను. బాబ్‌లియోన్ లేదా ఫస్తాత్ కోటను ఏడు నెలల వరకు చుట్టుముట్టిన తర్వాత లోనికి ప్రవేశించి కోటను జయించిరి.

ఫస్తాత్ విజయము తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) అస్కందరియా విజయము కొరకు అనుమతించిరి. ఇస్కందరియా ముట్టడి తొమ్మిది నెలల వరకు కొనసాగెను. హజ్రత్ ఉమర్ (రజి) వ్యాకులతకు గురై, ఇట్లు ఉత్తరము వ్రాసిరి. బహుశ మీరు అక్కడ వుండి సుఖానికి అలవాటు పడ్డారు కావచ్చును. లేనిచో విజయమునకు ఇంత సమయము పట్టదు. ఈ సందేశముతో ముస్లిములలో యుద్ధము గురించి ప్రసంగించి దాడి చేయండి. హజ్రత్ ఉమర్ (రజి) ఈ ఉత్తరము వినిపించిన తర్వాత హజ్రత్ ఇబాదహ్ బిన్ సామిత్‌ను హజ్రత్ అమర్ బిన్ ఆస్ పిలిచి, పతాకము వారికి అప్పగించిరి. ముస్లిములు భీకర దాడి చేసి నగరమును జయించిరి. వెంటనే హజ్రత్ అమర్ ఒక దూతను మదీనాకు పంపిరి. ఎంత వేగంగా వెళ్లగలిగితే అంత వేగంగా వెళ్లి అమీరుల్ మొమినీన్‌కు శుభవార్త అందించుమని అనిరి. దూత మధ్యాహ్నము వరకు మదీనా చేరుకొనెను. ఇది విశ్రాంతి సమయమని భావించి అతడు మొదట మస్జిద్ నబ్వీకి చేరుకొనెను. అనుకోకుండా హజ్రత్ ఉమర్ (రజి) స్త్రీ బానిస అటు వచ్చెను. ఆమె వెంటనే వెళ్లి అమీరుల్ మొమినీన్‌కు సమాచారము అందించెను. విజయ వార్త విని హజ్రత్ ఉమర్ (రజి) నేలపై సాష్టాంగము చేసి కృతజ్ఞతలు తెలిపిరి. అనంతరం నువ్వు నేరుగా నా వద్దకు ఎందకు రాలేదని హజ్రత్ ఉమర్ (రజి) దూతను ప్రశ్నించిరి. మీరు విశ్రాంతి తీసుకుంటున్నారని నేను భావించితినని అనెను. హజ్రత్ ఉమర్ ఇట్లనిరి. నువ్వు నా గురించి ఇలా ఎందుకు ఆలోచించావు. నేను పగలు నిద్రించినచో ఖిలాఫత్ భారమును ఎవరు మోస్తారు?

ఇస్కందరియా విజయము వెంటనే మొత్తం ఈజిప్టు జయించబడెను. ఈ యుద్ధములలో అధికంగా ఖైదీలు బంధించబడిరి. ఖైదీలందరి గురించి హజ్రత్ ఉమర్ (రజి) అమర్‌కు ఇట్లు ఉత్తరము వ్రాసిరి. ఇస్లాంలో చేరదలచినను లేదా తమ మతముపైనే కొనసాగుటకు అందరికి స్వేచ్ఛ గలదని అందరిని పలిపించి ప్రకటించండి.

ఇస్కందరియా విజయ విషయములో ప్రత్యేకంగా క్రైస్తవ రచయితల నుండి ఒక విమర్శ చేయబడినది. అనగా హజ్రత్ ఉమర్ (రజి) ఆదేశముతో ఇస్కందరియా గ్రంథాలయము ఆరు నెలల వరకు దహనము చేయడంతో ముస్లిముల మూర్ఖత్వము, అవివేకము బహిర్గమగుతుందని ఆలోచన వ్యాపింపజేయబడెను. నవూజుబిల్లహ్. ఏ జాతి నాయకుడు అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విద్యనభ్యసించుట ప్రతి ముస్లిం కర్తవ్యమని, విద్యాభ్యాసం కొరకు చైనా వరకు ప్రయాణించవలసి వచ్చినను ప్రయాణించండని ఆదేశించిరో ఆ జాతి ప్రజలపై గ్రంథాలయమును దహనము చేయు ఆరోపణ చేయుట వివేకము, సాక్ష్యములకు విరుద్ధమైన

విషయము. చాలా మంది క్రైస్తవ, ఐరోపా పరిశోధకులు సైతం ఇస్కందరియా గ్రంథాలయమును దహనము చేయు సంఘటన పూర్తిగా కల్పితమని, అసత్య కథనమని నిరూపించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ తమ పుస్తకము తస్దీఖ్ బరాహీనె అహ్మదియ్యహ్‌లో కూడ ఈ విమర్శను సాక్ష్యాధారాలతో సహా గట్టిగా ఖండించిరి.

హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) ఖిలాఫత్ హయాంలో ఇస్లామీయ ప్రభుత్వము తూర్పులో జైజూన్ నది, సింధ్ నది నుండి పశ్చిమములో ఆఫ్రికా ఎడారుల వరకు, ఉత్తరములో ఏషియా కూచక్ పర్వతములు, ఆర్మీనియా నుండి దక్షణములో అల్‌కాహిల్ సముద్రము, నైబ వరకు ఒక ప్రపంచ దేశముగా ప్రపంచ పటంలో ఆవిర్భవించెను. ఇస్లాం న్యాయ, కరుణ నీడలో అందరు సుఖ శాంతులతో జీవితము గడిపినారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఎవరైనా మిమ్ములను చెంప దెబ్బ కొట్టినచో మీరు కూడ కొట్టండని అల్లాహ్ తఆలా అనుమతి ఇచ్చినను ఎదురించుట వివేకమునకు విరుద్ధమైనచోట మౌనము పాటించుట మంచిది, తిరిగి చెంప దెబ్బ కొట్టకూడదని ఆదేశించెను. ఈ విషయమునకు నిదర్శనము ఏమనగా హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), ఉస్మాన్ (రజి) అఫ్ఘానిస్తాన్, బుఖారా తెగలు, కుర్దుల దౌర్జన్యములను క్షమించిరి. దీనికి కారణమేమణగా కొన్ని తెగలు ముస్లిములపై దాడి చేయలేదు, ముస్లిములు జాగరూకులు కావలెనని, వారిలో ఒక నూతన జీవిత ఒరవడి ఏర్పడవలెనని దేవుడు దాడి చేసెనని వారికి తెలిసి వుండెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఈ సంఘటనను బట్టి ఒక ఖుత్బాలో జమాఅత్‌కు ఇట్లు ఉపదేశము చేసిరి. కష్టములు, బాధలు మనందరిని అల్లాహ్‌కు సమీపములో చేర్చవలెను. అనంతరం ఇవే విజయములకు దారి తీయును. ఈ విషయములలో మనము భయపడుతు వెనుకడుగు వేసినచో తమ సంస్కరణ వైపు దృష్టి కలుగదు, కావున అభివృద్ధి కూడ జరగదు. ప్రగతి లభించి, కష్టములు ముగిసిన రోజులలో ప్రత్యేకంగా అల్లాహ్ తఆలా వైపు అధిక దృష్టి కలుగవలెను. మనకు మన ఆధ్యాత్మిక అభివృద్ధి, ఆధ్యాత్మిక మెరుగుతనము వైపు దృష్టి కలుగవలెను. నేడు కూడ ప్రతి అహ్మది అ విషయమును అర్థము చేసుకోవలెను.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |